ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను
* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.
96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం, డిసెంబర్ 17, 2025 పేజీలు: 6

# నేడే తుది తీర్పు..



**కామారెడ్డి, డిసెంబరు 16 (ప్రజాజ్యోతి):** జిల్లాలో మూడో విడత పంచాయతీ సమరానికి సర్వం సిద్ధమైంది. మండలాల్లో బుధవారం పోలింగ్, కౌంటింగ్ జరగనుంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వారం రోజుల పాటు గ్రామాల్లో అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇక పోలింగ్ సమయం ఆసన్నం కావడంతో పోటీలో ఉన్నవారిలో టెన్షన్ మొదలైంది. అధికార కాంగ్రెస్ పార్టీ, విపక్ష బీఆర్ఎస్, బీజేపీ బలపరిచిన అభ్యర్థులు హోరాహోరిగా తలపడుతున్నారు. మరి ఎవరిని అదృష్టం వరిస్తుందో బుధవారం తేలిపోనుంది.

బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. అనంతరం ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించడంతో పాటు ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహిస్తారు. ఎన్నికల నిర్వహణకు కలెక్టర్ ఎస్పీ ల పర్యవేక్షణలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

-మిగతా 2లో..

## ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు


-శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు
-1100 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు
పోలీస్ కమిషనర్ వెల్లడి

2లో



## నిజామాబాద్‌రూరల్‌లో కాంగ్రెస్‌కు ఘన విజయం

### సర్పంచ్ ఎన్నికల్లో 75 శాతం స్థానాల్లో జయభేరి




-మిగతా 2లో..

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 16 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో బలంగా నిలిచిందని, సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి తెలిపారునిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామంలోని ఖ

# నిజామాబాద్‌రూరల్‌లో కాంగ్రెస్‌కు ఘన విజయం

అమృత గార్డెన్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన ఏడు మండలాల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు, వార్డు మెంబర్లను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో 153 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు జరగగా, వాటిలో 120 గ్రామాల్లో (75 శాతం) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి కేవలం 20 సీట్లు మాత్రమే దక్కాయని, బీజేపీకి ఐదు సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. మిగతా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటాపోటీగా పోరాడి స్వల్ప తేడాతో ఓటమి చెందారని వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, అదే కారణంగా ఓటింగ్ శాతం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా 80 శాతం వరకు నమోదైందని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్ల ఆసక్తి లేని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే శక్తి లేదని విమర్శించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ప్రజల వద్దకు నేరుగా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి ప్రజలు మరింత మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు అమృతాపూర్ గంగాధర్, మాజీ ధర్పల్లి ఎంపీపీ ఇమ్మడి గోపి, నిజామాబాద్ రూరల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ పొలాసాని, మాజీ డిచ్పల్లి ఎంపీపీ కంచెట్టి గంగాధర్, డీసీసీ కార్యదర్శి ధర్మ గౌడ్, గుడి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు

**నిజామాబాద్ డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మూడవ విడత ఆర్మూర్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు గలవు. ఇట్టి సబ్ డివిజన్ పరిధిలో 12 మండలాలలో 148 గ్రామపంచాయతీలు ,1496 పోలింగ్ స్టేషన్ లలో , 3,26,029 మంది ఓటర్లు గలరు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ శాఖ పరంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది ఇందుకుగాను సబ్ డివిజన్ పరిధిలోని ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలలో మూడు చెక్ పోస్ట్ లను ( పోతంగల్ , సాలూర , ఖంద్గావ్ ) ఏర్పాటు చేసి నిర్విరామముగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7 వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. 60 సమస్యాత్మక ప్రాంతాలలో పటిష్ట మైన నిఘా వ్యవస్థ ఏర్పాట్లు చేయడం జరిగింది. 24 ఎఫ్.ఎస్.టీ టీమ్స్ , 4 ఎస్. ఎస్. టీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. లిక్కర్ మొత్తం 6 కేసుల లో 100.24 లీటర్లు సీజ్ చేయడం జరిగింది, వాటి విలువ దాదాపు 77,447/- గలదు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో బైండోవర్ లు మొత్తము 194 మందిని సంబంధిత తహసీల్దారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి వారిపై 2 కేసు నమోదు చేయడం జరిగింది . కమర్ పల్లి , నందిపేట్ పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 18 మంది వద్ద గన్ లైసెన్సు కలిగినటువంటి వారిని డిపాజిట్ చేయమని తెలియజేయగా 11 డిపాజిట్ చేయడం జరిగింది. మిగతా 7 గన్ లైసెన్సులు బ్యాంకుకు సంబంధించినవి గలవు. ఎవ్వరు కూడా ఎలాంటి అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించరాదు, ఎవరైనా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించి నట్లయితే వారిపై 163 బి.ఎన్.ఎస్.ఎస్,. చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది.


మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించిన ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టానాకలన్ గ్రామంలో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 1100 మంది సిబ్బందితో

## పట్టణ పరిశుభ్రతే లక్ష్యం.

**ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**బోధన్‌లో నూతన చెత్త సేకరణ వాహనాల ప్రారంభం.**

**బోధన్ డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా బోధన్ మున్సిపాలిటీ పరిధిలో చెత్తను సమర్థవంతంగా తరలించేందుకు నూతనంగా కొనుగోలు చేసిన వాహనాలను మంగళవారం ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. పట్టణ ప్రజలు చెత్త సమస్యతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతిరోజూ శానిటేషన్ పనులను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో చెత్తను సక్రమంగా సేకరించి తరలించేందుకు వీలుగా మొత్తం 15 నూతన వాహనాలను కొనుగోలు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో









పనిచేయాలని సూచించారు. అలాగే, ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీ కార్యాలయాన్ని తొలగించి, ఆధునిక వసతులతో నూతన మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే తుది తీర్పు

అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి-కలెక్టర్
తుది విడత పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పంపిణీ కేంద్రాల నుంచి మెటీరియల్ అందించాం. సంబంధిత సిబ్బంది పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి పోలింగ్ ప్రారంభించనున్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకున్నాం. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

## ఎమ్మెల్యేను కలిసిన సర్పంచులు





**నాగిరెడ్డిపేట్, డిసెంబర్15(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలో పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మాటూర్ గ్రామ సర్పంచ్ బెస్త భాగ్యశ్రీ సతీష్, తాండూర్ సర్పంచ్ భూమా యాదాగౌడ్, అక్కంపల్లి సర్పంచ్ వెంకగౌడ్ లు మంగళవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని, ప్రజా సమస్యలు తీరుస్తూ గ్రామాభివృద్ధికి నూతన సర్పంచ్ లు కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాయకులు సుభాష్ రెడ్డి, రవి గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఓం జగదాద్రి దేవి ఆలయంలో ధనుర్మాస పూజల ప్రారంభం



**బోధన్ డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలోని యంచ గ్రామంలో గల శ్రీఓం జగదాద్రి దేవి ఆలయంలో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ ధనుర్మాస పూజలు జనవరి 12వ తేదీన నిర్వహించనున్న గోదాదేవి అమ్మవారి కళ్యాణంతో ఘనంగా ముగియనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మొత్తం 27 రోజుల పాటు ప్రత్యేక పూజలు, భజనలు, సంకీర్తనలు నిర్వహించనున్నారు. ఈ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. ధనుర్మాసం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# జాతీయ కబడ్డి పోటీలకు తండ క్రీడాకారిణి ఉష ఎంపిక

**గాంధారి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

జాతీయ స్థాయి ఎస్జీఫ్ అండర్%-%17 బాలికల కబడ్డి పోటీలకు గుడివెనక తండ గ్రామానికి చెందిన బానోత్ ఉష ఎంపికైంది. గాంధారి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పేట్ సంగం విద్యార్థిని అయిన ఉష జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు.గుడివెనక తండ గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ విఠల్, మంగతీ బాయి దంపతుల రెండవ కుమార్తె ఉష. ఆమె ప్రస్తుతం పదవ తరగతి చదువుతోంది. క్రీడల్లో చురుకుగా ప్రతిభ చూపుతున్న ఉషకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ ప్రత్యేక శిక్షణ అందించడంతో జాతీయ స్థాయికి చేరుకోగలిగిందని తెలిపారు.గత నెల నవంబర్ 8 నుంచి 10 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం వొద్దులబయ్యారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎస్జీఫ్ కబడ్డి పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున ఉష ప్రాతినిధ్యం వహించి అద్భుతంగా రాణించింది. ఈ ప్రతిభ ఆధారంగా ఈ నెల 24 నుంచి మహారాష్ట్రలోని కొప్పూర్గావ్‌లో జరిగే జాతీయ స్థాయి కబడ్డి పోటీలకు తెలంగాణ జట్టు తరఫున ఉషను ఎంపిక చేసినట్లు వ్యాయామ



ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ వెల్లడించారు.పేద కుటుంబానికి చెందిన క్రీడాకారిణి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని గ్రామ సర్పంచ్ రవి నాయక్, ఉపసర్పంచ్ సంతోష్, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉషను అభినందించారు.

# గౌరారం 10వ వార్డులో మేల్డే లక్ష్మన్, 6వ వార్డు లో కమ్మరి మాధవి-సంగమేష్ ఘన విజయం



**గాంధారి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో నిర్వహించిన వార్డు సభ్యుల ఎన్నికల్లో 10వ వార్డు నుంచి మేల్డే లక్ష్మన్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో 93 శాతం ఓట్లను సాధించి, 177 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థులను ఓడించి గెలుపొందారు.స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు సన్నిహిత అనుచరుడిగా గుర్తింపు పొందిన మేల్డే లక్ష్మన్ అభివృద్ధి దిశగా ప్రజలు ఓటు వేసి గెలిపించారని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన 10వ వార్డు ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు అనంతరం మాట్లాడుతూ, వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం మేల్డే లక్ష్మన్ గాంధారి మండల యూత్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.అదేవిధంగా గౌరారం గ్రామంలోని 6వ వార్డు సభ్యులుగా కమ్మరి మాధవి%-%సంగమేష్ ఎన్నికయ్యారు. గ్రామస్థుల మద్దతుతో విజయం సాధించిన కమ్మరి మాధవి%-%సంగమేష్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రస్తుతం గౌరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కూడా వారు కొనసాగుతున్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన విజయంతో గౌరారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు విజేతలకు శు భాకాంక్షలు తెలియజేశారు.



## ఎన్నికల సిబ్బంది కి న్యాయ బద్దంగా రెమ్యూనరేషన్ ఇవ్వాలి

### – ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య,

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసారథి రెడ్డి కి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య కామారెడ్డి జిల్లా శాఖ తరపున మంగళవారం బీర్కూర్ మండలంలోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సిబ్బందికి సంబంధించి సమస్యలపై సమాఖ్య చైర్మన్ పంపరి ప్రవీణ్ కుమార్ అలాగే కో చైర్మన్ ఎన్సి ప్రభాకర్ ప్రతినిత్యం చేయడం జరిగింది.

1. పి ఓ మరియు స్టేజ్ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా రెమ్యూనరేషన్ చెల్లించాలి
2. రిజర్వ్ కేటగిరి ఎన్నికల సిబ్బందికి కూడా రెమ్యూనరేషన్ చెల్లించాలి
3. అధిక సంఖ్యలో ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్లకు అదనంగా పోలింగ్ సిబ్బందిని నియమించాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్డీవో కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది
4. అనారోగ్యం తో బాధపడుతూ సిబ్బంది కి ప్రత్యామ్నాయం గా రిజర్వ్ వారికి డ్యూటీ అలట్ చేసి సహకరించి నందుకు గాను ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య చైర్మన్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, పైన సూచించిన వినతులకు ఆర్డిఓ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో పంపరి ప్రవీణ్ కుమార్, చైర్మన్, ప్రభాకర్ కో చైర్మన్,కిషోర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఓటమి తర్వాత కూడా మాట నిలబెట్టుకున్న పిట్ల శ్రీనివాస్



**రాజంపేట డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పిట్ల శ్రీనివాస్ స్వల్ప ఓట్ల తేడాతో రెండో స్థానంలో నిలిచినప్పటికీ, ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం డాక్రా మహిళా సంఘాల అక్కలకు వాటర్ ట్యాంక్‌ను అందజేసి నీటి సమస్యకు పరిష్కారం చూపించారు. ఓటమి వచ్చినా ప్రజల పట్ల బాధ్యతతో పనిచేస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు మెంబర్ గుర్రాల రాము, బీజేపీ నాయకులు నాయిని ప్రశాంత్, పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యాయత్నం

**ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.**

**- ట్రాక్టర్ స్వాధీనం, నిందితుడి అరెస్టు మరియు రిమాండ్ కు తరలింపు.**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16. (ప్రజాజ్యోతి)**



ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల్లో ఓడిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం నాడున హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన కురుమ చిరంజీవి ట్రాక్టర్‌తో పిర్యాది మరియు అతనితోపాటు అక్కడ ఉన్న వ్యక్తులపైకి తీసుక వచ్చి హత్యాయత్నానికి ప్రయత్నించగ గంజి భారతి, బండమీద బాలమణులకు తీవ్ర గాయాలు కాగా, పద్మ సత్తవ్వ, తోట శారద, గంజి అద్విత్ లు మరియు పిర్యాది గాయపడ్డారు. ఈ ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో కేసు నం.234/2025 కింద బి.ఎన్.ఎస్ సెక్షన్లు 109, 351(రెండు) ఆర్ డబ్ల్యు మూడు(5) ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడు అగు కురుమ చిరంజీవిని సోమవారం నాడు అరెస్టు చేసి అదే రోజున రిమాండ్ కు తరలించడం జరిగింది. అదేవిధముగా హత్యాయత్నానికి ఉపయోగించిన ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేయడం జరిగింది.

## నూతన సర్పంచ్ కు సన్మానం

**రాజంపేట డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్‌ను శ్రీ వర సిద్ది వినాయక సిండికేట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరినీ కలుపుకొని ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వర సిద్ది వినాయక సిండికేట్ అధ్యక్షుడు విట్టం సిద్దిరాములు, పీఏసీసీ చైర్మన్ నల్లవెల్లి అశోక్, కాచాపురం గౌరినాథ్ శర్మ, డాక్టర్ హరినాథ్, మెత్తల పండరి, మోగిలిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# బాలల హక్కులపై అవగాహన సదస్సు

**రాజంపేట డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ సివిల్ జడ్జి టి. నాగరాణి, మాట్లాడుతూ బాలల హక్కులు తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, ఎక్కడైనా ఇటువంటి ఘటనలు జరిగితే భయపడకుండా న్యాయ సేవాధికార సంస్థకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాలల హక్కులను హరించే ప్రయత్నాలు ఎవరు చేసినా వెంటనే తెలియజేయాలని, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. బాలల హక్కులు, చట్టాలు, రక్షణ చర్యలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.




## సోమార్ పేట్ ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించిన:ఎల్లారెడ్డి ఎమ్మెల్యే






### ఆర్థిక సహాయం అందజేత

**ఎల్లారెడ్డి, డిసెంబర్-16(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామంలో చోటు చేసుకున్న ఘటనలో తీవ్ర గాయాలై హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలను మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరామర్శించారు. మొదట యశోద ఆసుపత్రికి వెళ్లి బిట్ల భారతిని ఆ తర్వాత వెల్నెస్ హాస్పిటల్ కి వెళ్లి బాలమణిని స్వయంగా పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేలా చూడాలని వైద్యులను కోరారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోమార్ పేట్ గ్రామంలో జరిగిన ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లా ఎస్పీ, డీఎస్పీతో



మాట్లాడి సంపూర్ణ విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఇప్పటికే పోలీసులు ఒకరిని రిమాండ్ తరలించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## కస్తూరిబా పాఠశాలలో వైద్య పరీక్షలు

**రామారెడ్డి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో గల కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహించిన వైధ్యదికారి డా సురేష్ కస్తూరిభ పాఠశాలలో 18 మంది పిల్లలకు హెల్త్ చెకప్ నిర్వహించండం జరిగింది. అందులో జ్వరం, జలుబు వివిధ సమస్యలు ఉన్న 8 మంది విద్యార్థులకు అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం కిచెన్ చెక్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డా.సురేష్, కస్తూరిబా ప్రిన్సిపాల్ వనిత, వైద్య సిబ్బంది ఏఎన్ఎం రజిత, జ్యోతిప్రియ,రమాదేవి,అరుణ, శ్రీహరి, దోమల శ్రీధర్, లు పాల్గొన్నారు.



## అధైర్యపడవద్దు భవిష్యత్తు మనదే



**సదాశివనగర్ డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఎదురైన అభ్యర్థి దొడ్లే రవి (నరేందర్ రావు)ను సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ అనసూయ-రమేష్ పరమర్శించారు. అధైర్యపడవద్దని, తాము ఎప్పుడూ అండగా ఉంటామని ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు.
ఎన్నికల్లో గెలుపు%-%ఓటములు సహజమని, ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని అన్నారు.

## కాలబైరవ స్వామికి సింధూర పూజలు





**రామారెడ్డి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం ప్రత్యేక సింధూర పూజలను నిర్వహించారు. తదుపరి భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ప్రత్యేక పూజలు



**సదాశివనగర్ డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం వజ్జెపల్లితండా నూతన సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ జగదాంబమాత, సేవాలాల్ మహారాజ్, రామారావు మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ%శీ%లో 101 కొబ్బరికాయల కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తండాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. జగదంబమాత, సేవాలాల్ మహారాజ్ అనుగ్రహంతో తండా ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి, నాయకులు మంగ్యానాయక్, గంగారాం నాయక్, దశరథ్, దూమ, లాల్ సింగ్, శంకర్ నాయక్, వెంకట్ రావు, దినేష్, రాహుల్, మదన్, రోషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ పదవికి రాజీనామా

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్16(ప్రజాజ్యోతి):**

మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ పదవికి రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్ రాజీనామా చేశారు.మంగళవారం తన రాజీనామా పత్రాన్ని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ దుందిగల్ల నర్సింలుకు అందజేశారు. మండలంలో ఇటీవల జరిగిన రెండవ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా గోపాల్ పెట్ గ్రామాపంచాయితీ సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించడంతో ఒక వ్యక్తికి రెండు పదవుల్లో కొనసాగరాదని నిబంధన ఉండడంతో తన డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన వంశీకృష్ణ గౌడ్ ను సొసైటీ పాలకవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సందీప్,డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి,గుర్రాల సిద్దయ్య, రాజిరెడ్డి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



# గంగమణి గంగారం లను సన్మానించిన అంబేద్కర్ కాలనీవాసులు





**ఇందల్వాయి డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఇందల్వాయి మండల కేంద్రం లోని ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన లోకాని గంగామణి నీ మంగళవారం ది ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఇందల్వాయి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలానికి చెందిన వాసులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంగామణి గంగారం తో పాటు ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యురాలు గంగా నర్సవ్వ లను మంగళవారం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంగమని గంగారం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే తమ ధ్యేయమని అభివర్ణించారు, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పేర్కొన్నారు, కాలనీలో త్రాగునీటి కోసం బోరు మోటర్ ను మంజూరు చేయిస్తామని, అలాగే అంబేద్కర్ కాలనీలో సిమెంట్ రోడ్లు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపుతామని ఆమె వెల్లడించారు, ఆమె వెంట లోకాని గంగారం , తుమ్మల గంగారం, పాశం నరసయ్య పూజ్యం రవికుమార్,నరేష్, పూజ్యం వీరయ్య,,కమ్మరి మహేశ్, రవికిరణ్, బుధయ్య , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నూతన సర్పంచ్‌కు ఆర్ఎంపీ డాక్టర్ల సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల నూతన సర్పంచిగా గెలుపొందిన బండి ప్రవీణ్ కుమార్ కు ఆర్.ఎం.పి డాక్టర్ అసోసియేషన్ వారు శాలువాతో సన్మానం చేసి సత్కరించడం జరిగింది. సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరుడిగా సేవ చేయడానికి గెలిపించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మీ యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# గుర్జాల్ తాండలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**గాంధారి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్థులు ఉదారంగా విరాళాలు అందించారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా బామన్ రాజారాం రూ.25,000, బస్సీ మనసా రూ.20,000లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా దాతలు శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు గుర్జాల్ తాండ గ్రామ ప్రజల తరపున ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇనుప రాడా తుపాకి తూటాక బలయ్యాడ
# అర్థం కాని పరిస్థితిలో వివరాలు తెలిసి రాలేదు.?

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్.16**

ఇందల్వాయి మండల కేంద్రంలోని దేవి గాడ్ గ్రామపంచాయతీ సమీపంలో గల దాబా హొటల్ వద్ద జరిగిన సంఘటనలో. ఆ వ్యక్తి ఈ విధంగా చనిపోయిందని అని అర్థం కాని పరిస్థితిలో ఈ సంఘటన జాతీయ రహదారి 44 పై మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం...ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ లోని నవాబ్ గంజ్ కు చెందిన మొహమ్మద్ సల్మాన్ 35 గత కొన్నేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ కు చెందిన ఒక లారీపై డ్రైవర్గా పనిచేస్తూ ఉన్నాడు. సల్మాన్ నాగపూర్ వైపు నుండి హైదరాబాద్ వైపు తన లారిలో ఒక లోడు నింపుకుని లారీని తీసుకొని వెళ్తున్న సల్మాన్ మార్గమధ్యంలోని ఇందల్ వాయి మండలంలోని దేవి తండా శివారులో జాతీయ రహదారి 44 కు అనుకొని ఉన్న ఒక దాబా హొటల్ వద్ద లారీని అపి, తన సోంత తమ్ముడు హైదరాబాద్ నుండి నాగపూర్ వైపు లారీని తీసుకొని వెళుతున్నారని సమాచారం ఇవ్వడంతో ఇద్దరు చేరోక్క వైపు తమ తమ లారీలను అపి అన్నదమ్ములు అలింగణం చేసుకున్నట్లు వారు వివరించారు. అంతలోనే వెనుక నుంచి వచ్చిన ఇంకో లారీ నుండి ఒక వ్యక్తి కిందికి దిగి సల్మాన్ తో వాగ్గివాదానికి దిగిందో లేదో తెలియదు గాని తుపాకితో కాల్చి హత్య చేసినట్లు మృతధ్యాన్ని బట్టి తెలుస్తుంది. వెంటనే ముందున్న ఒక దాబ యజమాని కొద్ది నిమిషాల తర్వాత ఈ ఘటనను గమనించి అక్కడికి వెళ్లి చూసేసరికి సల్మాన్ నెత్తి నుండి రక్తం కారుతుండడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఒక ఆర్.ఎం.పి దగ్గరికి తీసుకొని వచ్చారు. అప్పటికే సల్మాన్ ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిసింది.



మూడవ విడత ఎన్నికల్లో ఉన్న ఎస్ హెచ్ ఓ జీ సందీప్ కు స్థానిక పోలీసులు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వినోద్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వినోద్ మృతుడి తమ్ముడిని ఇతరులను తన వాహనంలో ఎక్కించుకొని ఘటన జరిగిన స్థలానికి బయలుదేరి వెళ్లారు. ఈ హత్యకు పాల్పడిన వాడు లారీను ఒకచోట వదిలి అటవీ ప్రాంతంలో పారిపోయినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కొద్దీ నిమిషాల వ్యవధిలోనే ఒక వ్యక్తి హత్యకు గురి కావడంతో స్థానికంగా ఈ విషయం చర్చనీయంగా మారింది. మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. నిందతుడి ని తమ అదుపులోకి తీసుకోవడానికి పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఘటన విషయమై ఎస్ హెచ్ ఓ జి సందీప్ ను వివరణ కోరగా ఇంక పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని, హత్య దేనితో చేసిందో ఇంకా పూర్తిస్థాయిలో నిర్ధారణ చేయలేదని చేసిన వెంటనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్.



**రెంజల్, డిసెంబర్ 16 ( ప్రజాజ్యోతి ) :**

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ సుహాసిని నితిన్ ను బోధన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు హామీ ఇచ్చారు.

# కొండాపూర్‌లో రేణుక ఎల్లమ్మకు
# మొక్కులు తీర్చుకున్న మానస శ్రీధర్

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 16 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానస శ్రీధర్‌ను గ్రామ ప్రజలు బలపరిచి గెలిపిస్తే రేణుక ఎల్లమ్మ దేవత ముందు 201 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటామని ఇచ్చిన వాగ్దానాన్ని మంగళవారం నెరవేర్చారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం రేణుక ఎల్లమ్మ ఆలయంలో 201 కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.

ఈ సందర్భంగా మానస శ్రీధర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గెలుపు సాధ్యమైందని, దేవత ఆశీస్సులతో కొండాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. గ్రామ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, కిషోర్ గౌడ్, ఆకుల జగన్, గౌస్ ఉద్దీన్, ఫరూక్, అశోక్, ఇసాక్, సుదర్శన్ గౌడ్, ప్రసాద్ గౌడ్, శ్రీధర్, సన్నీ, ప్రణయ్ గౌడ్, రవీందర్ గౌడ్, మహేష్ గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చీమన్ పల్లి నూతన సర్పంచ్



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 16 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన కళ్లెం నర్సయ్య మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చీమన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి చీమన్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ధర్మా భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఏనుగు రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి వార్డు మెంబర్లు గ్రామ వి డి సి కమిటీ తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యేను కలిసిన కొండూరు సర్పంచ్ నర్మల లత భాస్కర్ రెడ్డి

సిరికొండ మండలం కొండూరు నూతన సర్పంచ్ గా ఎన్నుకోబడ్డ నర్మల లత భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ వడ్ల గాయత్రి మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వ కలిశారు అనంతరం వారు మాట్లాడుతూ కొండూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేల సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. కొండూరు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. అందరిని కలుపుకుపోతూ గ్రామంలో అభివృద్ధి పథంలో నడిపించాలని వారికి సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, కొండూరు నూతన సర్పంచ్ నర్మల లత భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ వడ్ల గాయత్రి, వార్డు మెంబర్లు గ్రామ కమిటీ మెంబర్ తదితరులు ఉన్నారు

## శివాలయం ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం.



**రెంజల్, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ నాగ లింగేశ్వర శివాలయం యొక్క ప్రహరీ నిర్మాణ పనులను మంగళవారం సాటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు గ్రామ పెద్దలు,గ్రామస్తులు యువకులు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.స్థానిక ప్రజలు ఆలయ అభివృద్ధికి సహకారం ఉండాలన్నారు.ఆలయ అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించడానికి సిద్ధంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో,గ్రామ పెద్దలు దాసరి గంగాధర్,లక్ష్మీ నర్సయ్య గౌడ్,నాగనాథ్, గంగాధర్,మహేష్,బిక్షపతి,రామచందర్,నరేష్, గంగాధర్,నవీన్, నాగనాథ్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ పిట్ల ఎల్లన్న స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాలను నిర్మిద్దాం

### సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పి రామకృష్ణ పిలుపును ఇచ్చారు

**నిజామాబాద్ రూరల్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**
అమరుడు పిట్ల. ఎల్లన్న స్వగ్రామం అయినా సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం నాడు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మండల కమిటీ ఆధ్వర్యంలో 10వ, వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పి రామకృష్ణ మాట్లాడుతు: అతివాదం తలకెక్కిన పీపుల్ సార్ ఆనాడు పిరికితనంతో దొంగ చాటుగా నిరాయుధుడు అయినా పిట్ల. ఎల్లన్నను కాల్చి చంపారన్నారు. ప్రపంచ చరిత్రలో ప్రజలు లేని విప్లవాలు ఇక్కడ విజయవంతం కాలేవన్నారు. కొంతమంది సాయిదులతో విప్లవోద్యమాలు పురోగతి చెందు లేవని ఇది చరిత్ర చెప్పిన నిజమన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాయుధ పందా నుండి ప్రజాపంథాను మార్చుకుని విప్లవ ఉద్యమాలను నిర్మిస్తున్న ప్రజాపంథా రాజకీయాల వైపు అమరుడు కామ్రేడ్ పిట్ల ఎల్లన్న బలంగా నిలబడ్డాడు అన్నారు. ఇది అవునన్నా కాదన్నా జనమెరిగిన సత్యం అన్నారు. ఇప్పటికైనా మారిన పరిస్థితి కనుగునంగా సిపిఐ (ఎంఎల్) మావోయిస్టు పార్టీలోని బలమైన వర్గం పంథాను మార్చుకుని ప్రజాపంథా రాజకీయాలకానుగుణంగా రావడం



సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) విప్లవ రాజకీయాలే సరియైనవని స్పష్టమైనది అన్నారు. మిగతా సంస్థలు సైతం సరియైన రాజకీయాల వైపు నిలబడి విప్లవపార్టీల ఐక్యతను సాధించి దేశంలో విప్లవద్యమాల విజయవంతనికి పడుకోవాలని పిలుపునిచ్చారు. అమరుడు కామ్రేడ్ పిట్ల ఎల్లన్న స్ఫూర్తిని తీసుకొని బలమైన విప్లవోద్యమాలను నిర్మించాల్సిన బాధ్యత మన పైన ఉందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు ఆర్. రమేష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, బి కిశోర్, ఎం సాయిరెడ్డి,ఎం అనిస్, మండల నాయకులు ఎం లింబాద్రి, ఎస్ కిశోర్,ఎం నారగౌడ్,జె బాల్ రెడ్డి,జి కిరణ్,జి నర్సయ్య,పిట్ల చిన్న ఎల్లయ్య, జే రాజు, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన జగదాంబ తండా నూతన పంచాయతీ పాలకవర్గం



**నిజామాబాద్ రూరల్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి**
సిరికొండ మండలం జగదాంబ తండా గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు నెంబర్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సర్పంచ్ గా ఎన్నికైన మాలవత్ సుగుణ రవి నాయక్ ను ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు . గ్రామ పెద్దలు విడిసి సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు , అనంతరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గ్రామ సమస్యలు అన్నిటిని పరికరిస్తా అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్ నాయక్, వార్డు సభ్యులు నితిన్, మంజుల మహిపాల్, జేలీ బాయ్, సూవలీ, దేశ్య నాయక్, తండా నాయక్ కారోబార్ లు, లాల్సింగ్ నాయక్, వాగ్య నాయక్, పాన్ లాల్ , విఠల్ నాయక్, సంతోష్ నాయక్, శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకుల బలరాం నాయక్ , గంగాధర్,సంతోష్, చౌ క్లా నాయక్, గంగారాం, రణధీర్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా..

నాగిరెడ్డిపేట,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):
జాలాల్ పూర్ గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే జలాల్పూర్ గ్రామ సర్పంచ్ గా 348 ఓట్లతో భారీ విజయాన్ని అందించాయన్నారు. గ్రామ ప్రజలు నాపై నమ్మకముతో ఓటు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపదలు వచ్చినా ముందు ఉండి సమస్య పరిష్కరిస్తానని గ్రామాన్ని అభివృద్ధి బాటలో ఉంచుతానని తెలియజేశారు.



## గోవింద్ పేట్ సర్పంచ్ గా గెలిపించండి

**ఆర్మూర్ డిసెంబర్16(ప్రజాజ్యోతి)**
ఆర్మూర్ మండలం గోవింద్ పేట్,గ్రామ సర్పంచ్ గా సేవా చేసే అవకాశం వచ్చింది గ్రామ ప్రజా లకు నా మనవి మీఅమూల్య మైన ఓటు బ్యాట్ గుర్తు కు వేసి అధిక మెజార్టీ తో గెలిపించండి మికు ఏ కష్టం వచ్చిన నేను మికు అండగా నిలబడతా విద్య వైద్యం గ్రామ అభివృద్ధి అదే నా లక్ష్యం ఒక ప్పుడు నిటీ కొరత ఏర్పడ్డ సమయంలో నా సొంత డబ్బులు కర్చు పెట్టి గ్రమంలో గల్లి గల్లీ కి నిటీ ని ట్యాంకర్ ద్వారా ప్రజలకు అందించి నిటీ కష్టలను తీర్చాను ఇంకా ప్రజల కష్టలను చూసి చలించి గ్రమా సర్పంచ్ గా గెలిచి ప్రజలకు ప్రతి ఒక్క పని చేయడానికి మీ ముందుకు వస్తున్న నాపై గ్రామ ప్రజలు పెద్ద మనసు తో దయ చూపి గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ గా గెలిపించండి ఐదు సంవత్సరలా లో గ్రామ న్ని అన్ని రంగాలలో ముందు ఉచ్చుతా అని హమీ ఇస్తున్న ఆలా చేయని పక్షంలో రాజీనామా చేయడానికి సిద్ధం కులా మతా బేధం లేని నన్నూ ఒక్కసారి ఆడారించి గోవింద్ పేట్ గ్రామ సర్పంచ్ గా దయచేసి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీ తో గెలిపంచండి

